# గలగలా గోదారి

భైరవయ్య

పెద్దవీధులు నాలుగూ కలుపుతూ పెద్ద పందిరేశార్రా అబ్బాయ్. ఆకాశంమించి పూలజల్లు కురుస్తూ వుండగా అట్ట హాసంగా పెళ్ళిచేసార్రా ఆ సీతమ్మ తల్లికీ రామయ్య తండ్రికీ, అటూ యిటూ వూళ్ళో వున్న చిన్నా పెద్దా అందరూ పెళ్ళి పెద్దలేరా. అయినా అందరూ కలిసి రామభక్తుడైన శంకరం మేష్టారికే పెద్దరికం యిచ్చారు. ఆనాడు ఆ సీతా రాముల కళ్యాణం ఎలా అయిందో మనం చూళ్ళేదు కానీ-శంకరం మేష్టారి ఆధ్వర్యంలో, ఆ పుణ్యదంపతుల కళ్యాణం జరిగినట్టు, ఆ వూళ్ళో మళ్ళీ ఎన్నడూ జరగలేదురా. ఆనాడు రాముడి ముఖంలో మెరిసిన చిరునవ్వు యినాటికీ మాయలేదురా. సీతమ్మ తల్లి బుగ్గల్లో విరబూసిన కెంపులు నేటివరకూ వసివాడ లేదురా. నాటిసంతర్పణ సంబరాలు జనం యిప్పటికీ ముచ్చటించుకుంటూ వుంటారురా అబ్బాయ్. నాటి కోయడాన్సులు నేటికీ చిన్నపిల్లలు చేస్తూనే వుంటారు. ఆనాడు బుర్ర హరిదాసు చెప్పిన రామపట్టాభిషేకం గురించి యిప్పటికీ ముచ్చటించుకుంటూనే వుంటార్రా పెద్దవాళ్ళు. అవన్నీ ఒక ఎత్తు. శంకరం మేష్టారు చెప్పిన తులసీ రామాయణం మరో ఎత్తు. అది మరోసారి ముచ్చటించుకుందాంలే.

అసలు విషయమేమిటంటే, సీతారామకళ్యాణం చేద్దామనే సంకల్పం, వూళ్ళోవున్న రామదండుకి ముందు కలిగిందిరా అబ్బాయ్. ఆ సంకల్పాన్ని శంకరం మేష్టారి ముందు పెట్టారు.ఆ విషయాన్ని వూరి పెద్దల తో సంప్రదించడం, వాళ్ళందరూ కూడా మేష్టారే ఆధ్వర్యం వహించాలని కోరడం జరిగిపోయిందిరా. అది భగవ దాజ్ఞగా భావించిన శంకరం మేష్టారు, తన వెనక రామదండు కదలగా కార్యరంగంలోకి దూకార్రా అబ్బాయ్.

సీతారాముల కళ్యాణానికి ఆధ్వర్యాన్ని శంకరం మేష్టారి కివ్వడం, ఆ వూళ్లో కరణానికి, కొంత బ్రాహ్మ ణ్యానికి నచ్చలేదురా అబ్బాయ్. అందువల్ల ఆ కళ్యాణాన్ని బహిష్కరించారురా. ఆ సంగతి సూటిగా చెప్పకుండా, వెయ్యగలిగిన అడ్డుపుల్లలన్ని వేశారు. పెద్దరాజుగారితోటి, మిగతా పెద్దల తోటి సూచన ప్రాయంగా అన్నారు. 'శంకరం గారి ఆధ్వర్యమేవిటండీ, పెద్దలు మీరింత మంది వుండగా' అని చెప్పి చూసారు. ఆ పెద్దలు వీళ్ళ మాటలు పట్టించుకోలేదురా అబ్బాయ్.

''దేముడి పెళ్ళికి అందరూ పెద్దలేనయ్యా. మేష్టా రయితే బావుంటుందని అనుకున్నాం. అంతేనయ్యా. అందరూ తలోచెయ్యి వెయ్యకపోతే అవుతుందే మిటయ్యా' అన్నారు.

''దండుకోడానికి అవకాశంలేదని బాధగా వుందేట'' అనేశాడు పెదకాపు.

''ఫ!ఫ!భలేవారే. మీబోటి పెద్దలేవరైనా అయితే బావుంటుందని కానీ....''అని తేల్చేశాడ్రా కరణం, వేల్లేసినట్టయిన ముఖానికి చిరునవ్వుని పామేశుకుంటూ.

''అప్పుడైనా అడ్డుపడటం మానేశారా'' అంటావా. ఎలా మానార్రా అబ్బాయ్. తేలుకొండి తేలుకొండే.

## రాములోరు పూనారంటండి

వాళ్ళ ప్రయత్నాల్లో వాళ్ళున్నారులే.

ఒరేయ్ అబ్బాయ్. సంకల్పం కలిగిందెవరికిరా. ఆ వూరికుర్రకారుకి. అందులో కరణం కొడుకూ వున్నాడు. కుర్రకారంటే ఎవర్రా. సాక్షాత్తూ హను



మంతులవారి అంశమేకదరా. పెద్దలకన్నా రెండాకులు ఎక్కువ చదివి, రెండింతలు తెలివి తేటలున్నవాళ్ళురా. వాళ్ళంటియా స్కూలు కాని శంకరం మేష్టారి స్కూల్లో క్లాసు పుస్తకాల కన్నా జీవితాన్నే ఎక్కువ చదువు కున్నార్రా అబ్బాయ్. వాళ్ళకి శంకరం మేష్టారి మాటంటే సుగ్రీవాజ్ఞ. ఆ రామచంద్రుడి కైనా సరే, శంకరం మేష్టారి తరవాతే గౌరవం. ఆయన మీద తాటాకు పడ్డా దాన్ని భస్మం చేసేస్తారు. అలాంటిదిరా అబ్బాయ్ ఆరామదండు. చీకటి పడేసరికి మేష్టారింటికి చేరాల్సిందే. అర్ధరాత్రి వరకు ఆయన చెప్పే రామాయణ గాధలు వింటూ, వాటిని నెమరేసుకుంటూ ఆయన చుట్టూ అరుగుల మీద పడుకోవల్సిందే. అదంతేరా అబ్బాయ్.

అందుకని, మేష్టారికి వ్యతిరేకంగా వున్న కరణం మిగతా వాళ్ళంటే మహాకచ్చగా వుంది. మేష్టారే మంటారో అని ఆగార్రా. లేకపోతే ఆ రామదండు వాళ్ళనో పట్టుపట్టేదే. అలా అని వూరుకున్నారా. లేదురా అబ్బాయ్. వాళ్ళ ఎత్తులు ఎప్పటికప్పుడు పసి గడుతూనే వున్నారు. ''గచ్చ గచ్చ మహాభాగో'' అన్నట్టు వాళ్ళ ప్రయత్నాల్ని మొదట్లోనే తెగ్గొట్టారు.

కోయడాన్సు పార్టీ వాళ్ళు రాకుండా చేసేందుకు మనుషుల్ని పంపితే, ఆమనుషుల్ని మధ్యలోనే ఆపి! ఎనక్కెళ్ళకపోతే పుచ్చెల్లేచిపోతాయి! అని చెప్పారు. హరిదాసు రాకుండా ఆపుదామని వెళ్ళిన మనిషికి, ఆ దాసుదగ్గర వీళ్ళే కనిపించారు. బుర్రకథ పార్టీకి ముందే వెళ్ళి చెప్పారు, వూళ్లో జరుగుతున్న కుట్రని. నాటకం ట్రూపుతో వూళ్ళో గొడవ సంగతెప్పి, అందుకోసమని వాళ్ళు రాకపోతే, ఆ చుట్టుపక్కలెక్కడా వాళ్ళ నాటకం ఆడనియ్యమని చెప్పారు. అలా ఎక్కడికక్కడ కాసేసు కున్నార్రా అబ్బాయ్. ఆఖరుకి కరణాన్ని కలుసుకుని, 'గొడవజరిగితే కొబ్బరితోట మొత్తం, మొదళ్ళతో సహాలేచి పోతుం'దని చెప్పారు. ఆ దెబ్బతో కరణం మిగతా వాళ్ళు వెనకంజ వేసారనుకో. అయినా ఏదో విధంగా ఆ కార్యక్రమాన్ని అభాసుపాలు చెయ్యడానికి మార్గాల కోసం వెతకడం మానలేదురా.

ఇదిలా వుండగా, అవతల ఆ సీతారాముల కళ్యాణాని కి ఏర్పాట్లు భారీ ఎత్తున జరిగిపోతున్నాయిరా అబ్బాయ్. రాజులు, కాపులు అందరూ ఎవరిశక్తికి తగ్గట్టు వాళ్ళు ముందు కొచ్చేర్రా. బియ్యం, పప్పులు, కూరగాయలు, పళ్ళు, కొబ్బరికాయలు అలా కావలసిన వస్తువులన్నీ అమరిపోతున్నాయి. డబ్బులిచ్చే వాళ్ళు, వస్తురూపంగా యిచ్చే వాళ్ళు శ్రమదానం చేసే వాళ్ళుఅలా ఆ పుణ్య దంపతుల కళ్యాణానికి అన్నీ సిద్ధమవుతున్నాయి.

పెద్దపందిరేసి, ఆ పందిరిమీద దట్టంగా తాటాకులు కుట్టారు. రంగుకాయితాలు రకరకాలుగా కత్తిరించి కొందరు అంటిస్తే, పచ్చని మామిడితోరణాలు కొందరు కట్టారు. సర్వీరాట్లకి గెలలతో వున్న అరటి మొక్కలు కొందరు కడితే, పచ్చటి ఆకుల్తో వున్న కొబ్బరి మట్టలు కొందరు చుట్టారు. పందిరికిందంతా కుడి వేసి కొందరు చదును చేస్తే, కళ్ళాపి జల్లి కొందరు రంగురంగుల ముగ్గులెట్టారు.

సీతారాముల కళ్యాణవేదిక ఎంతగొప్పగా చేసారో తెలుసా. నాటి రాముడి కళ్యాణానికి, ఆ జనక మహారాజు కూడా అలా చేసి వుండడురా అబ్బాయ్. లేత కొబ్బ రాకులు తెచ్చి, చిత్రవిచిత్రంగా ఆర్చీలల్లారు. వూళ్ళో వున్న బెంచీలన్నీ తెచ్చి, విశాలంగా వేదిక చేసి, ఆ బెంచీల మీద తెల్లటి దుప్పట్లు వేసి, ఆ దుప్పట్ల మీద రోజా మల్లెలు, కనకాంబరాలు, మందారాలు ఒకటేమిటి దొరి

కిన ప్రతి పువ్వు కోసుకొచ్చి రకరకాలుగా మాలలు కట్టి అలంకరించారు. చీకటన్నది లేకుండా చెయ్యడానికి అత్తిలి నుంచి, తణుకు నుంచి గ్యాసులైట్లు ముందే తెచ్చి సిద్ధంగా పెట్టుకున్నారు. అలా ఆ కళ్యాణ వేదిక అంగరంగ వైభోగంగా తయారయిందిరా అబ్బాయ్. నాటి రాముడి కళ్యాణం చూడని వాళ్ళు, నేటి రాముడి కళ్యాణం చూసి తరించి పోయేలా వుందిరా అబ్బాయ్.

ఒక రోజు కార్యక్రమం మరో రోజు లేకుండా, రోజుకో వేడుకగా ఆ రాముడి కళ్యాణం జరిగి పోయిందిరా. చూసేవాళ్ళ ఒళ్ళు పులకరించేలా, రామ భక్తుల గుండెలు ఆనందంతో బరువెక్కేలా, వూరు వూరంతా ఆనందభాష్పాలు కళ్ళనిండగా ఆసీతారాముల కళ్యాణం జరిగిందిరా అబ్బాయ్.

ఆ మర్నాడు గ్రామ సంతర్పణరా. ఆ రాత్రి మంచి నీటి చెరువునుంచి నీళ్ళు మోసేవాళ్ళు నీళ్ళు మోస్తూనే వున్నారు. కూరలు తరిగేవాళ్ళు, బియ్యంబాగుచేసే వారు, తాలింపులు వేసేవారు, గుండిగలు వార్చేవారు, అలా ఎవరి పనుల్లో వాళ్ళు తన్మయులై పోయార్రా అబ్బాయ్. మర్నాటి మధ్యాహ్నం పదకొండు గంటలకే వంటలన్నీ సిద్దమయ్యాయిరా. వూరు వూరంతా పందిరి కింద విస్తళ్ళ ముందు చేరార్రా. ఎవరు ఏవరి పక్కన కూర్చున్నారో ఎవరూ పట్టించుకోలేదురా. అందరూ ఆ రాముడి బంట్లులా, ఆ సీతమ్మ తల్లి కన్న సంతానం లా పక్కపక్కనే పరాచికాలాడుకుంటూ కూర్చు న్నార్రా. వడ్డనలు ప్రారంభించ పోతున్నార్రా అబ్బాయ్.

ఈ లోపున 'కరణం గారి భార్యకి రాములోరు పూనారంటండి' అని కబురొచ్చిందిరా. కొందరు పరి గెత్తుకెళ్ళారు చూడటానికి. పూజారి కూడా వెళ్ళాడు హారతివ్వటానికి. వెనక కొంత రామదండు కూడా కదిలింది. పదకొండు గంటలకి కరణం భార్య మీది కొచ్చిన రాముడు మధ్యాహ్నం మూడైనా దిగలేదురా. ఉలుకుపలుకు లేదు. దిగదుడిచి కొట్టిన కొబ్బరికాయలకి లెక్కలేదు. వెలిగించిన హారుతులకి దిక్కులేదు.

ఇవతల పదార్థాలు చల్లారి పోతున్నాయి. వచ్చిన జనం కడుపులు మెలేసుకుపోతున్నాయి. తొమ్మిది రోజుల వుత్సాహం నీరు కారిపోతోంది. వూరి పెద్ద లంతా శంకరం మేష్టారి కేసి చూసార్రా అబ్బాయ్. రామదండు కదంతొక్కుతోంది. కళ్ళు మూసు క్కూర్చున్న శంకరం మేష్టారు కళ్లు తెరిచి అందరి కేసి చూసారు.

'రాముడు శాంత స్వరూపుడయ్యా. ఎందుకో ఆ తండ్రి ఈ రోజు ఉగ్రస్వరూపంలో వచ్చాడు. మామూలు ఉపచారాలతో సంతృప్తి పడటంలేదు. రాముడి కోపాన్ని తట్టుకో గలవాడు హనుమంతు డొక్క డేనయ్యా. హనుమద్భక్తుడెవడైనా వెళ్లి, ఆ వచ్చిన రాముడికి నమస్కరించి, నెత్తి మీద కొబ్బరి కాయని ఒక్క దెబ్బలో పగిలేట్టుగా కొట్టాలి...' అని అంటున్నా ర్రా ఆయన. ఈ లోపున, 'జై భజరంగభళీ, వీరహను మాన్‌కీ జై' అని కేకలు వినిపించాయిరా. రామదండు కదిలిందిరా. తలో చేతిలో తలో కొబ్బరికాయా.

రామదండు పందిరి దాటలేదు. కబురొచ్చిందిరా. 'కరణం గారి భార్యకి పూనకం తగ్గిందని. అంతేరా అబ్బాయ్. సంతర్పణతో సహా, రామ కళ్యాణం దిగ్వి జయంగా ముగిసింది. *




# 1960 కి ముందుగా మీరు జన్మించినట్లైతే ఈ ప్రకటన పూర్తిగా చదవండి.



**10 కి 9 మంది ప్రజలకి 25 ఏళ్ళకి పైబడ్డ వారికి జుట్టు వూడటం సంభవిస్తుంది...మరి ఇది వారికి తెలియదు!**

**ఆ 9 మందిలో మీరు ఒక్కరైతే ప్యూర్ సిల్వీక్రిన్ వాడటం నేడే ప్రారంభించండి.**

మీ దువ్వెనతో మీ జుట్టును గట్టిగా దువ్వండి మీ దువ్వెన మీదకి వెంట్రుకలు వచ్చినట్టయితే ఆనవాలు మీ జుట్టు వూడిపోతుందన్న మాట మీరు వెంటనే—అంటే యిప్పుడే చర్య తీసుకోవాలి లేకపోతే మీ జుట్టు పల్చనై పోయినట్టు మీకు అద్దంలో స్పష్టంగా కన్పించటం ప్రారంభిస్తుంది. ముఖ్యమైన ఎమినో ఏసిడ్‌లు జుట్టుకి సహజమైన ఆహారం అవి కొరతైతే, జుట్టుపల్చబడిపోయి ఆరోగ్యం కోల్పోతుంది వాటి కొరతని తొలగించక పోయినట్టయితే జుట్టు వూడిపోతూనే వుంటుంది. అందుచేత మీరు ప్యూర్ సిల్వీక్రిన్ వాడటాన్ని ఈ రోజే ప్రారంభించటం అవసరం




**ప్యూర్ సిల్వీక్రిన్‌లో ఏమిటి ఉంటాయంటే :**

(1) పెద్దది చేసిన ఒక ప్యూర్ సిల్వీక్రిన్ చుక్క సహజ జుట్టు అవసరాలని తీర్చేందుకు దేహం సమకూర్చే 17 ఎమినో ఏసిడ్‌ల అపూర్వ సమ్మేళనమే ప్యూర్ సిల్వీక్రిన్.

**ప్యూర్ సిల్వీక్రిన్ ఎలా పని చేస్తుందంటే :**

(2) లోపలకు చొచ్చుకు వెళ్ళే చర్య

ప్యూర్ సిల్వీక్రిన్ వెంట్రుకల మొదళ్ళలోపరకు వెళ్ళేదాక దాన్ని తలమీద చర్మ భాగంలో యింకేట్టు బాగా మర్దనం చెయ్యండి శాస్త్ర పరిశోధనలతో రూపొందించి ప్యూర్ సిల్వీక్రిన్‌లో ఇమిడ్చిన ప్రక్రియ పద్ధతి యిప్పుడు పని చెయ్యటం ప్రారంభిస్తుంది; మళ్ళీ జుట్టు పెరుగుదల కొనసాగేట్టు దోహదం చేస్తుంది. మీ జుట్టు మళ్లీ యథా ప్రకారం ఆరోగ్యంగా పెరిగే వరకూ మీరు ప్యూర్ సిల్వీక్రిన్‌ని రోజుకి రెండుసార్లు చొప్పున ప్రతి రోజూ వాడండి.




**ప్యూర్ సిల్వీక్రిన్**

OBM/9824/Tel